# సూదికోసం కలవరం

(తమిళ మూలం: రాజం కృష్ణన్)

తీయనైన వేణుగానం ఆ మధ్యాన్న వేళలో గాలిలో జిమ్ముతూ వచ్చి ఆ కొండల శ్రేణిలో మారు మోగింది. పక్కనే ఒక కవి ఉండి ఉంటే ఆ పచ్చ రంగు గడ్డీ, దానికి నేపథ్యంగా కనిపించే నీల ఆకాశమూ, ఆ మధ్యాన్న నిశబ్దంలో వినిపించే రాగమూ -వాటి గురించి ఒక పద్యమే రాసి ఉంటాడు. కాని ఆ సమయంలో అక్కడ మనుషులెవరూ లేరు; ఒక కుర్రవాడు మాత్రం పిల్లనగ్రోవి వాయిస్తున్నాడు. మరెవరూ లేకపోతే ఏం? దేవుని సృష్టిలో కవిత్వమనేది మానవుల గుత్తసొమ్మా ఏమిటి? తక్కిన జీవరాసులలోకూడా కవిత్వం ఉండవచ్చు; ఐతే మానవులకి మాత్రం అది తెలియపరచడం సాధ్యం; మరెవరికీ అ శక్తి లేదు. అందువలన తక్కినవాళ్ళ హృదయాల్లోనుంచి కల్పనా శక్తి, అనుభవాలూ రావు అని మనం చెప్పగలమా?

ఒక కవి ప్రకృతిని ఆనందిస్తునట్టు శీతి పచ్చిక బయలులో పడుకొని నెమరు వేస్తూ జోఫీ వేణుగానం వింటోంది. కాని, జోఫీ, పశులకాపారి, చుట్టపక్కలు లెక్కచేయకుండా, ఒకే పాటనే మళ్ళీ మళ్ళీ వాయించుతున్నాడు. పసిపాప నడవడం నేర్చుకున్నప్పుడు ఎలాగ తొట్టుబడి మళ్ళీ మళ్ళీ లేవడానికి ప్రయత్నం చేస్తుందో



అలాగే తన వాయింపులో అపస్వరాలు వచ్చినా జోఫీ పాట ఆపలేదు. కిందటి రాత్రి గుడిలో ఒక భజన జరిగింది. అప్పుడు వాళ్ళ మామయ్య మరియన్ పిల్లనగ్రోవితో వాయించిన పాట విని జోఫీ పరవశమైంపోయాడు: " రఘుపతి రాఘవ రాజారాం, పతీతపావన సీతారాం." అప్పటినుంచి ఆ పాటని తను పిల్లనగ్రోవిలో వాయించాలని జోఫీకి ఒకటే ఆశ. ఐతే తన తగ్గర పిల్లనగ్రోవి లేదు; మామయ్య పిల్లనగ్రోవిని అప్పుడప్పుడు అతనికి తెలియకుండా తీసుకొనివచ్చి జోఫీ మెల్ల మెల్లగా స్పృతి చేర్చి, మామాయ్య లేనప్పుడు అభ్యాసం చేసాడు.

వాడికి రాత్రంతా నిద్ర పట్టలేదు. మామయ్య పిల్లనగ్రోవి తనకి ఎలాగ దొరుకుతుంది? అదృష్టవశంగా మరునాడు ఆదివారం; పొద్దున్నే మామయ్య పక్కనున్న ఊరి బజారుకి వెళ్ళిపోయాడు. జోఫీకి చాలా సంతోషం. మామయ్య పిల్లనగ్రోవిని తీసుకొని తన పశువుల మందతో పచ్చ బయలుకుకి వచ్చేసాడు. కాని ఎన్నో గంటలు, ఎన్ని విధాలుగా వేళ్ళు మార్చి వాయించినాకూడా తన కల్పనలో ఉన్న ఆ స్పృతి రావటం లేదు.

ఐతేనేం, కొంత సమయంలో అతని ప్రయత్నాలు సఫలమయ్యాయి. ఆఖరికి ఎలాగో సరి ఐన స్పృతి అతని చెవుల్లో వినిపించింది. పెదిమలనుంచి తీయని రాగం; నేరక వేళ్ళు పిల్లంగ్రోవిమీద కదలాడాయి. ఇక పిల్లంగ్రోవినుంచి స్వరాలు వచ్చాయి: " రఘుపతి

రాఘవ రాజారాం, పతీతపావన సీతారాం." చాలా కాలం తపస్సు చేసినతరువాత ఆ భగవంతుని దర్శనం కలిగినట్టు జోఫీ ఆనంద తన్మయత్వంలో మైమరిచిపోయాడు. ముంచుకుపోయే అనందంతో జోఫీ నిలబడ్డాడు. చప్పట్లు కొట్టుతూ, నవ్వుతూ, చిందులాడాడు. అతన్ని చూసి శీలి కూడా లేచి అతని ఆనందాన్ని పంచుకున్నట్టు నిలబడింది.

జోఫీ పరుగెత్తుకొని వెళ్ళి రెండు చేతులూ చాటి శీలీ మెడను చుట్టుకున్నాడు. శీలీ కూడా ఎగపీల్చుకొని తన మొహాన్ని జోఫీపై వాల్చింది. శీలి యజమానుడు అప్పాజీ గౌండర్కి శీలి దగ్గరకి వెళ్ళాలంటే భయం; అది ఒక పెంకి ఆవు, తన్ను కాలదన్నుతే? మరి జోఫీ తీరూ, మురికి బట్టలూ చూసి శీలి ఎందుకు అసహ్యపడదు? కాని అప్పాజీ గౌండర్, ఆడంబరంగా మంచి తెల్ల ధోతీ, షర్టు వేసుకొని వస్తే శీలి అడవి జంతువుగా మారిపోతుంది. జోఫీ బయటకి చూడడానికి ఎలా ఉన్నా, అతని హృదయంలో ఎటువంటి కళంకమూ లేదు అనా? వాళ్ళిద్దరూ ఆకారంలోనూ, జాతిలోనూ, వేరే వేరేగా ఉన్నాకూడా ఇద్దరి హృదయాలు ఒకటే -అది వాళ్ళకే తెలియదు. వాళ్ళ అన్యోన్యమైన ప్రేమను ఎలా తెలియపరచడం? చూసేవారికి ఏమీ తెలియదు. ఒక హృదయం లోతట్టు ఇంకొక హృదయానికే బోధపడుతింది. అది మాటలతో వీలుకాదు.



ఐతే, ఒక విధంగా చూస్తే, జోఫీకి శీలికి చాలా పోలికలున్నాయి.శీలి జగత్మాత అర్పించిన పచ్చని బయలులో నివాసం చేస్తూ, ఆమె ఒడిలో పెరిగింది జోఫీ పచ్చ గడ్డి తినకపోయినా వాడుకూడా భూదేవి అంశమే. శీలికి ఎలాగ తన బంధువులగురించి ఏమీ తెలియదో అలాగే జోఫీకి తన తల్లి తండ్రులు ఎవరో తెలియదు. ఆ కొండలపై ఉన్న బంజరు భూమి, పశువుల మంద, ఆ పశువుల పాక, తన యజమానుడు అప్పాజీ గౌండర్, తన మామయ్య మరియన్; ఇవే వాడి ప్రపంచం. ఆ ప్రపంచంలో కళంకం లేని వాడి హృదయాన్ని అపహరించినవి ఆ పశువు శీలి, ఆ పిల్లనగ్రోవి. ధనమూ, సిరిసంపదలు, బంగళాలు, విదేశ యాత్రలు ఇవన్నీ జోఫీ తలపులో ఏనాడూ లేవు. ఐతే వాడికి తప్పకుండా ఒక పిల్లనగ్రోవి కావాలి; తను దానితో తనకు కావలసిన సరళి వరుసలు వాయించాలి.

అస్తమానమూ వాడు ఉండేది తన మందతోనే; ఉదయం, సాయంకాలం కొండలెక్కి తన మామయ్య ఇంటికి వెళ్ళి అక్కడ ఏం ఇస్తారో దాన్ని తింటాడు. రోజంతా ఆ బంజరు భూమిలో తన మందతో తిరుగుతాడు. రాత్రి పశువుల పాకలో ఒక మూల కంబళి చుట్టుకొని పడుకుంటాడు. తనకి తెలిసినంతవరకు జోఫీ జీవితం ఇలాగే సాగింది. కాని రెండు మాసాల ముందు ఒక మార్పు వచ్చింది: అతని యజమానుడు అప్పాజీ గౌండర్ అందరి

దగ్గర తను జోఫీకి పదిహేను రూపాయలు జీతం ఇస్తున్నానని చెప్పారు; ఐతే జోఫీకి అది చేతిలోకి రాలేదు.

జోఫీ మామయ్య మరియన్ కి ఇంకా పెళ్ళి కాలేదు. అతను గవర్నమెంట్ తోటల్లో కూలిగా పని చేస్తున్నాడు. అతన్ని చూస్తేనే జోఫీకి భయం. తను జోఫీ జీతం తీసుకున్నాను అని చెప్పేటట్లు నెలా మొదటి తారీకు మరియన్ జోఫీకి నాలుగణాలు ఇస్తాడు: "పెళ్ళి ఏమైనా కొనుక్కొని తిను," అని అంటాడు.

జోఫీ ఆ నాలుగణాలని తన మురికి లంగోటిలో దాచి పెట్టుకున్నాడు. ఎందుకో తెలుసా? తను సొంతం గా ఒక పిల్లనగ్రోవి కొనాలి; ఆ పాలవాడు బెట్టన్ కొడుకు ఇక మామాయ్య ఈంటికి వచ్చినప్పుడు సంతకి వెళ్తే, జోఫీకి ఒక పిల్లనగ్రోవి కొని తెస్తానని మాట ఇచ్చాడు.

శీలి మీద ఆనుకొని తను పొదుపుచేసిన డబ్బుని తలుచుకుంటే జోఫీకి ఒకటే ఆనందం; మొహం లో చిరునవ్వు కనిపించింది; ఆ కుర్రవాడి భంగిమ చూసేవాళ్ళకి పసువుల మధ్య పాడుతూ, ఆడుతూ ఉన్న బాల కృష్ణుడు జ్ఞాపకానికి వస్తాడు. కాని అటువంటి పవిత్రమైన ఆలోచనలేవీ మరియన్ కి తోచలేదు; అతను అప్పుడే సంతనుంచి అప్పాజీ గౌండర్ తో తిరిగి వస్తున్నాడు. ఎక్కడో జరుగుతున్న యుద్ధం, ధరల ఎగుదల, ఇక పశువులకి



కావలసిన ఎర్ర గడ్డి కరువైపోవడం - వీటిగురించి వాళ్ళిద్దరూ మాట్లాడుతున్నారు.

" జోఫీ!" అని ఒక సింహ గర్జన వినిపించింది. కుర్రవాడు తిరిగి చూసాడు. భగ భగమని మండే కళ్ళతో యజమానుడు వాడిని తిట్టాడు:

"ఏమిరా వెధవా! నేను ఉత్తికే నీకు పదిహేను రూపాయలు నెలా నెలా ఇస్తున్నానా? ఆ నల్ల ఆవు గోబీ తోటలో దూరి మేస్తుందని చౌకీదారు దాన్ని బందెలదొడ్డిలో కట్టిపేట్టేసాడు. నువ్వేం చేస్తున్నావు, ఇక్కడ?"

జోఫీ మొహం నల్లబడింది. జాలికలిగే మొహంతో తన రెండు చేతులూ గుండె మీద అదుముకున్నాడు. వాడి మృదువైన, అమాయకపు కళ్ళు క్షమాపణ కోరాయి. ఐతే వాడి యజమానుడు ఎప్పుడైనా తన నౌకరులవద్ద దయా దాక్షిణ్యం చూపే మనిషా? అతనికి తన వ్యాపారమూ, లాభమే ప్రధానం. అతను జోఫీని కాల్చివేస్తున్నట్లు చూసాడు. ఇక మరియన్ మాటకి వస్తే అతను తన తలపాగ తీసి, దాన్ని ఊడదీసి, ఉరుకుగా మెలిపెట్టి, ఒక కొరడా తయారు చేసాడు. జోఫీ భయంతో వొణికాడు. ఇక వాడి మీద దెబ్బలు - ఒకటి తరువాత ఒకటి - వాలాయి. అవును మరి, అప్పాజీ గౌండర్కి కోపం వచ్చి మరియన్ని ఉద్యోగం నుంచి కొట్టిపారేస్తే, ఎవరికి నష్టం?

"ఐయ్యో! ఇటుపైన నేను జాగ్రత్తగా ఉంటాను," అని ఏడుస్తూ జోఫీ దెబ్బలనుంచి తప్పించుకోడానికి ప్రయత్నించాడు. గడ్డిలో ఉన్న ఆ పిల్లనగ్రోవిని చూసి మరియన్ కి కోపం ఇక్కా ఎక్కువైంది.

" నువ్వు ఆడడం, పాడడం కూడా చేస్తున్నావా? మరెందుకు దాన్ని ఇక్కడ తీసుకొని వచ్చావ్? నీకు ఎంత గుండె ధైర్యం? నేను ఇంట్లో లేనప్పుడు తలుపు తెరిచి దాన్ని తీసావు కదూ? నువ్వు రానూ రానూ గడ్డరిగా తయారవ్వావ్. పెధవా, ఇచ్చిన పని చేయక ఆటలూ, పాటలూనా? " అని తిట్టి ఇంకా రెండు దెబ్బలు వీపు మీద  వాయించాడు. జోఫీ బలంగా ఏడ్చాడు; కన్నీరు ధార ధారగా కురుస్తోంది. వాడిని చూస్తూ శీలి మూలుగు పెట్టింది.

"రాత్రికి కావలసిన గడ్డి కోసేవా, లేదా?" అని అప్పాజీ గౌండర్ జోఫీని అడిగాడు. "అందుకోసమే వెళ్తున్నానండి, " అని జవాబు చెప్పి గోని సంచిని భుజాల మీద వేసుకొని, చేతిలో కత్తితో జోఫీ మైదానంకి నడిచాడు. ఆ రోజు వాడి మనసులో చెప్పలేని అనందం. ఇంకా రెండు రోజుల్లో బెట్టన్ కొడుకు మూలం పిల్లనగ్రోవి దొరుకుతుంది; తనకి ఈ ప్రపంచంలో మరేం కావాలి?



ఒక వైపు తన మందలోని పశువులు చూస్తూ తన రెండు చేతులతో గడ్డిని కోసి, ఆ పాత గోని సంచిలో తోపాడు. ఆ నీలగిరి కొండలలో నవంబరు మాసం వచ్చినా గడ్డకట్టడం ఇంకా ఆరంభించలేదు. లేకపోతే ఆ పచ్చ గడ్డి చీడపట్టి పోతుంది. అప్పుడు పచ్చ గడ్డికోసం ఆ గోని సంచీ, కత్తీ పత్తుకొని జోఫీ అడవంతా వెతకాలి.

జోఫీ తల ఊపుతూ గడ్డిని సంచిలోకి నొక్కాడు. గభాలున - సంచి అడుగున కన్నం ఉందేమో - ఉన్న గడ్డి అంతా బయట పడింది.

" ఓ, ఈ గోని సంచి చిరిగిపోయింది; ఇందులో ఏ గడ్డి నింపడం చేతకాదు," అని జోఫీ తనలో తనే చెప్పుకుంటూ, కొంచ సమయం అక్కడే, తన రెండు చేతులూ మొత్త మీద పెట్టుకొని నిలబడ్డాడు. తరువాత కొంత దూరంలో ఉన్న ఆ గోబీ తోటకి నడిచాడు.

" అక్కడ  ఉన్న చౌకీదారు ఆ తోటలనుంచి తక్కిన ఊర్లకి గోబీలు పంపిస్తాడు కదా? వాడి దగ్గర తప్పక ఒక గోనిసూది ఉంటుంది. నేను అది తీసుకువచ్చి ఈ గోనిసంచీని కుట్టుకుంటాను."

దారిలో శీలి మేయడం చూసాడు. జోఫీ గోబీ తోటకి వెళ్ళడం చూసి శీలి వాడి వెనుక నడిచింది. శీలికి గోబీ తోట అంటే చాలా ఇష్టం. అది చూసి జోఫీ శీలిని వీపు మీద తట్టాడు. " అమ్మయ్య!

నీకు గోబీ తోటకి రావాలని ఉందా? మరి నువ్వు వస్తే యజమానుడు నా నడ్డి పిరగ్గొడతాడు." దాన్ని ఆపి, ఆ తోట చౌకీదారుని కలుసుకొని చెప్పాడు: " మామయ్యా, మీ గోని సూదిని నాకు ఇస్తారా? నా గోని చిరిగిపోయింది. నేను దాన్ని కుట్టాలి."

"గోని సూది కావాలా? దాని మొన పిరిగి పోయింది; ఇది నువ్వు వాడగలవా? లేకపోతే ఇంకొక చిన్నది ఇస్తాను." చౌకిదారు తోటకి పక్కన ఉన్న కొట్టుకి పెళ్ళాడు. ఇంతలో జోఫీ నేల పడిన కొన్ని గోబీ ఆకులను ఏరుకొని తన చింపి గోనిలో నింపుకున్నాడు.

చౌకిదారు గోనిసూదితో తిరిగి వచ్చి, నవ్వుతూ, కాని కొంచం మోటు స్వరంతో జోఫీని అడిగాడు: "నువ్వేం నింపుతున్నావ్ ఈ గోని సంచిలో."

"మరేం లేదు .. ఎండ గడ్డి .. ఆవుకోసం .." అని ఇగిలించి గోని పిప్పాడు.

నవ్వుతూ చౌకిదారు మళ్ళీ అడిగాడు: " నీకు అదేమో నీ సొంత తండ్రిగారి ఆవులాగ కదూ? ఐతే ఆ ఆవు రోజూ ఎంత పాలు ఇస్తున్నాది?"

జోఫీ జవాబు చెప్పక నవ్వేసాడు. చౌకిదారు దగ్గర జనపనార ముక్కలోనించి పేలాడుతున్న ఆ గోని సూది పుచ్చుకున్నాడు.



శీతి జోఫీ కోసం ఆతురతో కాచుకొని నిలబడింది. బయటకు పెళ్ళిన తండ్రి సాయంకాలం తినుబండారాలు తీసుకు వస్తారని ఎలా పిల్లలు ఆశపడతారో అలాగే శీతి కూడా జోఫీ రాకను ఎదురు చూసింది. " దొంగా, నువ్వు వాశన పట్టేసావన్న మాట!" అని అంటూ జోఫీ గోని సంచిని ఊడదీసి గోబీ ఆకులను శీతి ముందు నేలపాలు చేసాడు. దాని తరువాత తను పచ్చ గడ్డి కోసిన జాగాకి వచ్చాడు. గోనిలో చిరిగిన జాగాలను పరిశీలించి కుట్టడానికి గోని సూది, జనపనార ఎక్కడ అని చూసాడు. అవి అక్కడ కనిపించలేదు. తన లంగోటిని తీసి అందులో దాచి పెట్టానేమో అని చూస్తే అక్కడ లేదు. " ఐతే గోని సంచిలోనే దాన్ని గుచ్చేసానేమో?" అని తనలో చెప్పుకొని మళ్ళీ మళ్ళీ గోని సంచిని పెతికాడు. సూది దొరకలేదు.

ఉన్నపాటున ఒక ఆలోచన కలిగింది; గుండె తటుక్కు తటుక్కు మని కొట్టుకుంది; భయం లాక్కుంది. శీతి గోబీ ఆకులు తింటున్న జాగాకి పరుగెత్తుకొని పెళ్ళాడు. శీతి గోభీ ఆకులు తినేసి తన మిత్రుని ఆహ్వానించింది. కాని శీతి ఎదురుచూసినట్టు జోఫీ మొహంలో ఆనందం లేదు. జోఫీని " నువ్వు ఎందుకు ఇలాగ ఉన్నావు?" అని అడుగుతున్నట్లు శీతి చూసింది.

జోఫీ కళ్ళు నేల మీద తీవ్రంగా ఏమో పెదుకుతున్నాయి. వొణికే చేతులతో తడుముకుంటూ ఆ గోని సూదికోసం చూస్తున్నాడు.

శీతి వాడి చేతులు వాసన చూసింది;జోఫీ ఏమిటి వెదుకుతున్నాడో తనకి తెలియలేదు. జోఫి త్వరగా శీతి నోరు తెరిచి తన చేతిని అందులో దూర్చాడు - ఒక వేళ ఆ సూదిని శీతి గోబీ ఆకులతో కలిసి మింగేసిందేమో?

మళ్ళీ జోఫీ గుండె కలవరపాటులో కొట్టుకుంది. నోరంతా ఎండకట్టిపోయింది. కన్నీరు కారుస్తున్నాడు. పిసికిడి చప్పకట్టేసింది. కలవరపడుతూ ఇలాగా అలాగా నడిచాడు. శీతి మెడా, పొట్టా మృదువుగా తన చేతులతో తడుముతూ చల్లగా నొక్కాడు. శీతి మళ్ళీ ఎగపీల్చింది - జోఫీ ఎందుకు కలవరపడుతున్నాడో తెలియక. " ఐయ్యో! నువ్వు ఆ సూదిని మింగేసావు! నేనెందుకు నీకు ఆ గోబీ ఆకులు ఇచ్చాను? " జోఫీ ఏడ్చాడు. రెండు చేతులూ జోడించి ఆ నీలాకాశం చూసి హార్దికంగా వేడుకున్నాడు. "దేవుడా, మమ్మల్ని కాపాడు!"

పశువుల పాకనుంచి యజమానుడి ఆర్పు వినిపించింది: "జోఫీ, గడ్డి కోయడం పూర్తి ఐందా? తొట్టిలో నీళ్ళు నింపాలి." జోఫీ కళ్ళు తుడుచుకొని తన పనికి సిద్ధమైయాడు. కోసి పెట్టిన గడ్డి ఉన్న జాగాకి వచ్చి , దాన్ని గోనెసంచిలో నింపి మూట కట్టాడు. దాన్ని మోసుకొని, కొండలెక్కి, పశువుల పాకకి వచ్చాడు. వాడి అడుగులు ముందులాగ లేవు; కళ్ళలో కాంతి లేదు. కన్నీరుతో రెప్పలు బరువైపోయాయి. " జోఫీ, ఏమైంది?



గోనెసంచి చిరిగి పోయిందా? ఎందుకు మరి దాన్ని కుట్టలేదు?" అని యజమానుడు అడిగాడు.

జవాబేమీ చెప్పకుండా జోఫీ పాకకి వెళ్ళి గడ్డిని నేల పెట్టాడు. " ఏమిరా? ఎందుకు ఏడుస్తున్నావు? నీకేం కావాలి?" అని మళ్ళీ యజమానుడు అడిగాడు. " ఏమీ లేదండి," అని హీనమైన స్వరంలో చెప్పి జోఫీ తొట్టి దగ్గరకి వెళ్ళాడు.

ఆ రాత్రి జోఫీకి నిద్రపట్టలేదు. ఆ సూది తన మనసుని ఆరడిపెట్టుతుంటే అదెలా సాధ్యం? వాడి కలతకి నిదర్శనంగా శీతి రాత్రి పది గంటలకి మూల్గడం ఆరంభించింది. కంబళీని వెంటనే విసిరికొట్టి, లాంతరుని తీసుకొని దాని కోడిని రగిలించి, జోఫీ శీతి దగ్గరకి పరుగెత్తాడు. శీతి లేచి నిలబడి బాధతో తలని ఇలా అలా ఊపింది.

కొంచసేపు ఏంచెయ్యాలో తెలియక జోఫీ ఏడ్చాడు. ఆ తరువాత నెమ్మదిగా తొంగి చూసాడు. ఆ రాత్రే మొట్టమొదట మంచు కురవబోతుంది. శీతలమైన గాలి మొహం మీద బాదగానే జోఫీకి ఒక ఆలోచన కలిగింది.

తొట్టిలోనుంచి ఒక బాల్చీలో నీళ్ళు పోసి శీతి ముందు పెట్టాడు. శీలు నీళ్ళు తాగితే ఒక వేళ ఆమె గొంతుకలో చిక్కుకున్న ఆ సూదిని బయటకు కక్కుతుందేమో? కాని శీతి ఆ నీళ్ళని వాసనకూడా చూడలేదు. జోఫీ దాని నోరు తెరిచి బలవంతంగా

ఒక రేకు పాత్రలోనుంచి నీళ్ళు పోయడానికి ప్రయత్నించాడు. కాని శిల్లీ నీళ్ళు తాగలేదు; దాని నోరు బయటనే నీరంతా కారిపోయింది. జోఫీ లేత హృదయంలో ఒకటే నొప్పు: " ఈ సూది గొంతుకలో చిక్కుకొనడం వలన శీతి చచ్చిపోతుందా?" ఆ తలపే వాడు భరించలేకున్నాడు. శీతి చుట్టూ తిరిగుతూ తన రెండు చేతులనూ దాని వొంటి మీద తడిమాడు. శీతి ఓపలేనంత బాధతో, కన్నీరు కార్చుతూ, మూల్గు పెట్టింది.

ఆ అర్ధ రాత్రి నిశబ్దంలో జొఫీకి భయం ఎక్కువైంది. ఆ అంధకారంలో ఎటు చూసినా ఆ సూది శీతి కంఠంలో చిక్కుకున్న దృశ్యమే కనిపించింది. ప్రతీ క్షణము ఆ సూది ఎలాగైనా బయటకి రావాలని అని జోఫీ వేడుకున్నాడు.

శీతి జాలికలిగే మొహంతో జోఫీని చూసింది; వాడు ఎందుకు బాధ పడుతున్నాడో తెలిసినట్టు వాడి మొర పిన్నాది: " శీతి, నీకు ఎంత కష్టం! యమధర్మరాజు లాగ నేను గోబీ ఆకులలో సూదిని పడేసి నీకు మోసం చేసాను. శీతి, నువ్వు మూగ, నీకు నీ బాధ చెప్పడం చేత కాదు!"

కటిక రాత్రిలో మెరుపులు మెరిసినప్పుడు జోఫీ మనసులో ఎన్నో కొత్త తలపులు వచ్చాయి. ఈ అపాయం గురించి తన యజమానుడికి చెప్తే, అతను ఏమైనా పరిహారం చెయ్యరూ? గత సంవత్సరం ఆ నల్ల ఆవు కాలు పిరగ్గొట్టుకుంటే



పశువైద్యశాలనుంచి ఒక డాక్టరు వచ్చాడు. అతను ఇప్పుడు శీతిని చూస్తే ఏమైనా మంచిది చెయ్యడూ? కాని . . అప్పాజీ గొండర్కి తన అజాగ్రత తెలిసిందంటే అతను నన్ను దండించకుండా ఉంటాడా? జోఫీ వొళ్ళు భయంతో అదిరింది. ఇక తన మామయ్య సంగతి: తను బ్రతికి ఉండగా తన తోలు ఒలిచేస్తాడు. ఐతే . . అందుకోసం శీతి కంఠంలో సూదితో కష్టపడాలా? దెవుడా, శీతి కష్టపడకూడదు!

కుర్రవాడికి గభీమని ఎక్కడినుంచో గుండెధైర్యం వచ్చింది. తను యజమానుడి దగ్గర వెళ్ళి ఈ అపాయం గురించి చెప్పడం; పశువైద్యశాలనుంచి టోపీ, పంట్లాంతో డాక్టరు రావడం;ఆ పెధవ సూదిని ఒక క్షణంలో శీతి గొంతునుంచి తీయడం - ఇవన్నీ వరుస వరుసగా చిత్రాలలాగ జోఫీ మనసులో కనిపించాయి.

మరేం ఆలశ్యం చెయ్యకుండా కంబళీని భుజం మీద వేసుకొని, చేతిలో లాంతరు తీసుకొని జోఫీ పశువులపాకనుంచి బయటపడ్డాడు. వాడు వెళ్ళడం చూసి శీతి మళ్ళీ మూలుగు పెట్టింది.

జోఫీ తిరిగి చూసాడు. పాకలో మరేం దీపం లేదు. లాంతరుని శీతి దగ్గర పెట్టి ఒంటరిగా బయటకి నడిచాడు. అప్పాజీ ఇల్లు పక్కనే - రెండు ఫర్లాంగుల దూరంలో - ఉంది. కాని అది కటిక చీకటి; మంచు మోపుగా పడుతోంది. సరైన కాపుదల లేనప్పుడు

అపురూపమైన ధైర్యంతో జోఫీ - శీలి కోసం బాధ పడుతూ, దాని అవస్థకి తనే కారణమని - మంచులో నడిచాడు.

శీతలమైన ఆ నేలలో కాలు పెట్టగానే అవి ఇరుకించుకున్నాయి. మీదనుంచి పడే మంచు వాడి కంబళీ, పాత కోటూ మించడంతో జోఫీ గుండే గడ్డకట్టింది. ఐనా జోఫీ సిట్టసిలువుగా నడవలేదు; కాళ్ళూ పూర్తిగా నేలమీద లేవు. మంచు చెవుల్లో పడి పిసికిడి తగ్గిపోయింది. అతనిలో ఉన్న అన్ని ఆలోచనలు గడ్డకట్టుకొన్నాయి.

" నేను చాలా దూరం నడిచి వచ్చేసాను. ఇంకా కొంచం దూరమే నడవాలి. శీలి ఎలాగ ఉందో?" అలా అనుకుంటూ జోఫీ కొంచం ఆగి ఒక సారి ఊపిరి పీల్చాడు. ఇప్పుడు కాళ్ళను అంగాపంగా వేస్తూ నడిచాడు. కొంచెం కొంచెంగా ఊపిరి పీల్చడం కష్టంగా ఉంది. తేలికైన అతని వొళ్ళు ఇప్పుడు భారంగా ఐపోయింది; ముక్కు, కళ్ళనుంచి ధార ధారగా నీరు కార్తోంది. జోఫి అడమరిచి పోయాడు: తను ఉండేది ఎక్కడ? దారి ఎటు? తను ఎటువైపు నడవాలి? వాడికి ఏమీ అర్ధం కాలేదు. వాడికి తెలియకుండానే కంబళి జారిపోయింది; మంచు రేకలు వాడిని చుట్టుముట్టేసాయి. చలి అతని దేహమంతా అల్లుకొని చివరకు గుండెని చేరింది.

ఉన్నపాటున జోఫీ మనసులో శీలీ, దాని గొంతులో చిక్కుకున్న సూది, జారి పోయాయి. వాడు కూడా మెల్లగా నెలమీద



జారిపోయాడు. ఎక్కడ చూసినా అంధకారం; మంచు మాత్రం తీవ్రంగా, బరువుగా పడుతోంది.

తెల్లవారింది. సూర్యుడు బయటకి వచ్చాడు, మంచు కరిగిపోతోంది. అప్పాజీ గౌండర్, పాలవాడు బెట్టన్ పశువులపాకకి వచ్చి శీలి బాధపడడం చూసారు; అది గడ్డి తినడం లేదు; నీరు తాగటం లేదు; రెప్పలు అలసిపోయి, రాత్రంతా నిద్ర లేక, మూల్గుతూ ఉందని వాళ్ళకి బోధపడింది. " వాడు ఎక్కడ? ఎక్కడికి వెళ్ళిపోయాడు? కుర్రవాడికి అంతా ఆటలే, ఇక వాడి సంగతి చూడాలి. ఆవుకి ఏదో జబ్బు; రాత్రంతా మూల్గుతూనే ఉంది; దీపం వెలుగుతోంది. బెట్టన్, వెళ్ళు . . కుర్రవాడు మరియన్ ఇంట్లో ఉన్నాడేమో చూడు . . అబ్బా, రాత్రంతా ఎంత మంచు పోసింది!పచ్చ గడ్డి అంతా గడ్డకట్టికుపోయింది . ." అని అంటూ యజమానుడు బెట్టన్ని పంపి జోఫీని వెతకమన్నారు.

" ఈ ఆవులు ఎప్పుడూ అల్లరి చేసే రకమే; ఒక రోజు సరిగా చూసుకోపోతే ఎంత కష్టాలు మనకి! ఇప్పుడు ఈ పశువుని పశువైద్యశాలకి పంపించాలి, " అని అలసటతో అప్పాజీ గౌండర్ అన్నారు. తరువాత పాలు పితకడానికి వెళ్ళారు.

బెట్టన్ పరుగెత్తుకొని వచ్చాడు. వాడికి ఊపిరి పీల్చడం కష్టంగా ఉంది.

"నీకేం కావాలి, ఇప్పుడు? ఎంతసేపు ఆ వెధవ జోఫీని వెతుకుతావు? పాలు తీసుకువెళ్ళడానికి ఇంకా సమయం రాలేదా?" అని కోపంతో అప్పాజీ గౌండర్ అడిగారు.

" దేవరూ, ఆ జోఫీ ఆ మంచులో వొళ్ళంతా గడ్డకట్టుకొని పోయి పడిపోయాడు. వాడు అసలు ఎందుకు అక్కడికి వెళ్ళాడు? నేను వాళ్ళ మామకి చెప్పి ఇప్పుడే వస్తున్నాను."

అప్పాజీ గౌండర్ ఆశ్చర్యంతో కళ్ళు పెద్ద చేసి వాడిని చూసారు. " ఏమిటీ, మన ఇంటికి వచ్చే దారిలో శవముందా? నేనేం చూడలేదే? వాడు ఎందుకు రాత్రిలో అక్కడకి వెళ్ళాడు? లేకపోతే ఇది ఆ మునీశ్వరునికి చేసిన పాప ఫలమా? అగ్గి పెట్టాలని జోఫీ కట్టెలు వెతుకుతున్నప్పుడు ఇది జరిగిందేమో? " ఇందులో ఏదో రహస్యం ఉందని అతని అనుమానం.

" నాకు అదేం తెలియదు. వాడు బ్రతికి ఉన్నాడా అని నేను చూడలేదు," అని అన్నాడు బెట్టన్.

"వెధవా, ఊరుకో! నువ్వు ఈ పాలు తీసుకొని వెళ్ళు. నేను వెళ్ళి చూస్తాను, " అని చెప్పి అప్పాజీ గౌండర్ కనమ దిగి వెళ్ళారు.

అక్కడ ఒక కొండ మీద, ఒక రాతి కట్టడంలో, అనేక గుడిసెల మధ్య, ఒక దీపం ఎప్పుడు వెలుగుతూ ఉంటుంది. ఒక త్రిశూలం



ద్వారం ముందు భూమిలో పాతబడి ఉంటుంది. అదే మునీశ్వరుడు గుడి; కొండ జాతివారికందరికీ అతనంటే అభిమానం. ఆ కొండజాతివారికి - ఇంకా నాగరికత దాడి చెయ్యని వారిలో - మునిశ్వరుడు తన్ను చిన్నపుచ్చిన వాళ్ళని ఖటువుగా దండిస్తాడు అనే నమ్మకం ఉంది.

మరియన్, తక్కిన వాళ్ళ లాగే, జోఫీ ఏదో తప్పు చేసాడని అందుకే మునీశ్వరుడు వాడికి శిక్ష విధించాడని నమ్మాడు. అందరితో కలిసి మాట్లాడిన తరువాత మరియన్ జోఫీని మోసుకొని వెళ్ళి గుడి ద్వారంలో పెట్టాడు. కొంచ సమయంలో జనులు గుంపుగా చేరారు. గుడి పూజారి, స్నానం చేసి, త్రిశూలంతో వచ్చి, ఉడుకు వాయించుతూ మునీశ్వరుని జోఫీపై కోపం తగ్గించుకోమని ప్రార్థించాడు. మధ్యాన్నం కూడా వచ్చేసింది, జోఫీలో ఎటువంటి మార్పూ రాలేదు. పూజ అవగానే జనులందరూ పటాపంచలు చేసారు.

మరియన్ మాత్రం కుర్రవాడి పక్కనే శోకంతో కూర్చున్నాడు. జోఫీ తల కొంచం కదలింది. వాత్సల్యమూ, ప్రేమా కలసిన స్వరంతో మరియన్ " జోఫీ!" అని పిలిచాడు. అదే తను మొట్టమొదటిగా, ఆఖరిగా, ఆ కుర్రవాడిని అభిమానంతో పిలవడం.

బెట్టన్ కొడుకు అప్పుడే పరుగెత్తుకొని వచ్చాడు. వాడి చేతిలో జోఫీ ముమ్మరంగా ఆశించిన పిల్లనగ్రోవి ఉంది. ఆ రోజే సంతలో వాడు కొని తెచ్చాడు.

"జోఫీ!" అని స్నేహితుడు పిలిచాడు. కన్ను రెప్పలు కొంచం తెరుచుకున్నాయి. ఆ పిల్లనగ్రోవీ, ఆ మిత్రుడు జోఫీకి కొంచం ప్రజ్ఞ తెచ్చి ఉండాలి. మొహంలో ఒక చిరునవ్వు; ఆతురతో చెయ్యి ఎత్తాడు. కాని చెయ్యి బరువుగా ఉంది. జోఫీ పెదిమలు కదిలాయి; ఏమో చెప్పడానికి ప్రయత్నం చేసాయి. కాని " నీ . . . కావాలి " అనే సబ్దం తప్పిస్తే మరేం మాట రాలేదు. అంతే; కళ్ళు మళ్ళీ మూసుకున్నాయి. మరియన్ పిల్లనగ్రోవి తీసి కుర్రవాడి పక్కన పెట్టాడు.

సూర్యాస్తమనం ఐంది. చలీ, రాత్రి వచ్చేసాయి. మరియన్ రాత్రి అక్కడే ఉందామని అనుకున్నాడు. దేవుడు కరుణించి జోఫీకి ప్రాణం ఇస్తాడేమో అని ఒక ఆశ. చిరిగిన గోనె సంచులూ, కంబళీతో ఒక చిన్న డేరా కట్టాడు. పక్కనే నిప్పు చేసుకొని కుర్రవాడు పక్కనే పడుకున్నాడు.

అలసట వలన మరియన్ వెంటనే నిద్ర పోయాడు. అతను మళ్ళీ లేచినప్పుడు తెల్లవారింది కాని గుడిలో చీకటిగానే ఉంది. ఇడుగు దీపం ఆరిపోయింది. అగ్గిపుల్లతో దాన్ని మళ్ళీ వెలిగించాడు. తన రెండు చేతులూ జోఫీ పై పెట్టాడు. చలిగా ఉంది. దిపాన్ని జోఫీ



మొహం దగ్గరకి తెచ్చి చూసాడు. జోఫీ దేహంలోనుంచి ప్రాణం పోయింది. దీపం మరియన్ చేతులనుంచి జారి నేలపడింది; మరియన్ కంటగింపుగా కన్నీరు కార్చాడు.

ఉదయం సూర్యకిరణాలు పచ్చ గడ్డిపైని మంచు గడ్డలమీద పడుతుంటే అవి రత్నాల్లాగ మెరుస్తున్నాయి. చౌకిదారు కంచె తలుపు మూసి గోబి తోటనుంచి వెలుబడ్డాడు. అతను నడుస్తున్నప్పుడు గడ్డిలోని మంచు గడ్డలు అతని చెప్పులని తడపటంతో అతని కాళ్ళు చెమ్మగిల్లాయి. నడుస్తూంటే అతను నేలపై ఏదో చూసి ఆగాడు. ఆ ఎండిన గడ్డిలో ఒక గోని సంచి సూది, జనపనారతో కనిపించింది; సూదీ తుప్పు పట్టేసింది, దాని మీద మంచు గడ్డలు కనిపించాయి. " ఓహ్, ఇది ఇక్కడ ఉందా? ఇది పోయిందని ఆ పిల్లవాడు దీనికోసం నాకు రెండు అణాలు ఇచ్చాడు. పాపం, ఇంక బ్రతికున్నాడు అనుకుంటా .. ఇక మునీశ్వరుడుకి కోపం వస్తే ఎవరైనా బతకగలరా?" అని తనలో తనే చెప్పుకుంటూ సూదిని తీసుకున్నాడు.

పశువులపాకలో అప్పాజీ గౌండర్ మేసిన ఒక పశువుకి పగ్గం తాడు కట్టారు. చౌకిదారుని చూసి అతను అన్నారు: " పాపం, పిల్లవాడు! వాడికి ఎప్పుడు ప్రాణం పోయిందో మనకి తెలియదు. మరియన్ నిద్రలో ఉన్నాడు. తెల్లవారున జోఫీ పోయాడు. చాలా మంచివాడు."

" ఓ, అలాగా? చచ్చిపోయాడా? నిన్ననే నా దగ్గర గోనె సంచి కుట్టడానికి నన్ను సూది అడిగాడు. అప్పుడు బాగానే కనిపించాడు. ఈ రాత్రిలో ఎక్కడికో వెళ్ళాడు మునిశ్వరుని శాపం వాడిని కొట్టేసింది. ఐతే ఆ ఎర్ర పశువుకి ఏమైంది? బెట్టన్ దాన్ని నిన్న పశువైద్యశాలకి తీసుకొని వెళ్ళాడే, " అని చౌకిదారు అడిగాడు.

"నన్నెందుకు అడుగుతావ్? ఈ పశువులవలన నాకు ఎన్నో ఇబ్బందులు. ఆ ఎర్ర పశువుకి ఒక కాలులోనూ, నోటిలోనూ వ్యాధి. నిన్న అది గడ్డి తినలేదు, నీళ్ళు తాగలేదు. అది అకస్మాత్తుగా జరిగింది. ఒక సూదిమందు ఇచ్చిన తరువాత ఇప్పుడు పరవాలేదు. ఆ కుర్రవాడు నన్ను నట్టేట ముంచేసాడు. వాడిలాగ నాకు మరెవరు దొరుకుతారు చెప్పు? వాడికి తల్లీ లేదు, తండ్రీ లేడు, కాని చెప్పిన పని బాగా చేస్తాడు, చెప్పినది వింటాడు."

" అవును, నిజమే, నేను వెళ్ళాలి. మరియన్ ఒంటరిగా ఉన్నాడు. మీరు వస్తారా?" అని చౌకిదారు అడిగాడు.

" నేనూ వెళ్ళాలి. నేను వెళ్ళిన తరువాతే అంత్య క్రియలు జరుగుతాయి. నేను నా పని చూసుకొన్న తరువాతే వెళ్తాను. ఇంతలో మరియంకి నేను సహాయం చెయ్యాలి. నేను బెట్టన్ని



పంపించేసాను. పాపం, మరియన్! " అని అంటూ గౌండర్ తొందర తొందరగా సీసాల్లో పాలు పోసారు.

ఆ మూల కట్టబడి ఉన్న శీలికి వాళ్ళ సంబాషణ బోధపడి ఉంటుంది. జోఫీ మామూలుగా నిద్రపోయే జాగాని శీలి ఎగపిల్చింది. దాని నల్ల కళ్ళలో కన్నీరు కనిపిస్తోంది.

*******